

## వెలుగు పూదోట

మతాబుల వెలుగులు, తారాజువ్వల మిరుమిట్లు మనదేశంలో దీపావళి వేళ కనువిందు చేస్తాయి. జపాన్‌లో దీపావళి లేదుగా! అయినా ఏడాదిలో రెండుమూడుసార్లు వివిధ ప్రాంతాల్లో 'ఫైర్‌వర్క్స్ ఫెస్టివల్' నిర్వహించుకుంటారు జపనీయులు. ఆ పండుగలో బాణసంచా చేసే వింత అంతా ఇంతా కాదు. తటాలున ఎగసిన టపాసులు గాలిపటాలల్లే.. ఆకాశ దేశానికేగి అక్కడి తారామణులకు సవాలు విసురుతాయి. ఇలాతలం నుంచి భళా అనిపించేలా బయల్దేరిన కాంతిపుంజాలు నీలాల నింగిలో వెలుగుల కొబ్బరితోటను ఆవిష్కరించాయి. ఈ సుందర దృశ్యాన్ని ట్రావెల్ ఫొటోగ్రాఫర్ సెత్సునా కురౌజ్ క్లిక్ మనిపించి అవార్డు గెలుచుకున్నాడు.